క్లుప్తంగా

అన్నసమారాధన



అన్నసమారాధనను ప్రారంభిస్తున్న గ్రంధి రవితేజ

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని ఆది లక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రులు ముగింపు సందర్భంగా అఖండ అన్నసమారాధన నిర్వహించారు. ఈఅన్నదానాన్ని గ్రంధి రవితేజ ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు, దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించామని ధర్మకర్తల మండలి చైర్మన్ ఏలూరు సాయివెంకట సత్యనారాయణ తెలిపారు. ధర్మకర్తలు సేవా సంఘం సభ్యులు రజక సంఘం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అమ్మ ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి



అన్నసమారాధనను ప్రారంభిస్తున్న జామి హైమావతి

ఆకివీడు: ఆకివీడు పట్టణాభివృద్ధికి గ్రామ దేవత ఆశీస్సులు ఉంటాయని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం పెద్దింటి అమ్మవారి ఆలయం వద్ద అన్నసమారాధనను చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణతో ప్రజల్లో ఆధ్యాత్మికత భావం పెరిగిందన్నారు. మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి మాట్లాడుతూ పెద్దింటి అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. దేవస్థానం చైర్మన్ బొమ్మారెడ్డి మాధవరెడ్డి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మేకా పార్వతి, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్‌కుమార్, దేవస్థానం డైరెక్టర్లు కుంకట్ల చంద్రావతి, ఆవాల శ్రీనివాస రావు, మణిపురు మహేషబాబు, వాసా పద్మావతి పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు



సమావేశంలో మాట్లాడుతున్న దుర్గాభవానీ.

ఉండి: భారత జాతీయ మహిళా సమాఖ్య పోరాటాల ఫలితంగానే మహిళా హక్కులు, చట్టాలు రూపొందించుకోవడం జరిగిందని సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మత్స దుర్గాభవాని అన్నారు. గురువారం ఉండి ఏఎంసీలో జిల్లా మహాసభ నిర్వహించారు. నెక్కంటి జగదాంబ, సావారపు దేవి, యర్రంశెట్టి శాంతమణి అధ్యక్షవర్గంగా నిర్వహించిన సమావేశంలో దుర్గాభవాని మాట్లాడుతూ చట్ట సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం సమాఖ్య ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లును 2029 తరువాతే దానిని అమలు చేస్తానని చెప్పడం మహిళలను మోసగించడమేనన్నారు. సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు పాల్గొన్నారు.

సింహగర్జనను విజయవంతం చేయాలి

పెనుగొండ: గుంటూరులో ఈ నెల 29న నిర్వహించనున్న నూర్ బాషా దూదేకుల సంఘ సింహ గర్జన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సంఘ సభ్యులు షేక్ నాగూరు మీరా సాహెబ్, షేక్ రంజాన్‌షరీఫ్‌లో కోరారు. గురువారం పెనుగొండలో సింహగర్జన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో మస్తాన్, బబాన్, సత్తార్, షాజన్, షేక్‌సుజాయుద్దీన్‌లు పాల్గొన్నారు.

జగనన్న సంకల్పంతో ఆరోగ్య భాగ్యం

ఉండి: వైద్యం ఖరీదుగా మారిన ప్రస్తుత తరుణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలందరికీ ఆరోగ్య భాగ్యాన్ని కల్పించాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్యాన్ని చేరువ చేశారని యండగండి గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి అన్నారు. గురువారం యండగండిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైద్య శిబిరం ఏర్పాటు చేసి స్పెషలిస్టు వైద్యులతో పరీక్షలు చేయిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరాల్లో పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు అద్భుతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ వైద్య శిబిరాలకు గ్రామాల్లోని ప్రజలంతా వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని అన్నారు. పేదవాడిపై ప్రేమతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలంతా తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దత్తాల సుజాతరాణి, గ్రామ పార్టీ అధ్యక్షుడు టి.గోపాలకృష్ణ, వేగేశ్న వేణు, వెలగపల్లి టోనీ, వర్ధనపు ప్రసంగి, మంతెన రామరాజు, బొడ్డు సూరమ్మ, మానుకొండ నాగరాజు, జీ సుందర్‌కుమార్, జేసీఎస్ మండల కన్వీనర్ బులుసు రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే జగన్ ప్రభుత్వం లక్ష్యం

కాళ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం కల్పించాలన్న ధ్యేయంగా పరిపాలన సాగుతోందని ఏలూరుపాడు గ్రామ సర్పంచ్ భూపతిరాజు జగ్గారాజు అన్నారు. ఏలూరుపాడులో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో వివిధ విభాగాలలో స్పెషలిస్టు వైద్యులతో ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు అందజేస్తారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య సేవలు పొందారు. ఎంపీటీసీ సభ్యులు చిన్నాపరపు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు, మంతెన రామకృష్ణరాజు, దాట్ల బాపిరాజు, పడమట సుబ్బయ్య, దాట్ల రామభద్రరాజు, పడమట సతీష్, ఆది, రంజిత్ వైద్యులు సునీల్, ఆశా వర్కర్లు సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



యండగండి ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యసేవలను పరిశీలిస్తున్న సర్పంచ్ కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ సుజాతరాణి



ఏలూరుపాడులో రోగులకు జగనన్న ఆరోగ్య కిట్‌లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



భీమవరంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న తోట భోగయ్య, తదితరులు

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ఇంటివద్దకే వైద్యాన్ని చేరువ చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు గౌరిపర్తి సత్యనారాయణ, అల్లూరి చిన సాయిరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు వేగేశ్న నరసింహరాజు అన్నారు. కొవ్వాడ అన్నవరం గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ అనారోగ్యం చేస్తే ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే పరీక్షల పేరుతో వేలు ఖర్చవుతున్నాయన్నారు. ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం గ్రామగ్రామాన వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారని ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అల్లూరి భాస్కరరాజు, రేవులగడ్డ రాజ్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

భీమవరం (ప్రకాశం చౌక్): ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య కోరారు. గురువారం పట్టణంలోని 24, 3, 14 వార్డులలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తోట భోగయ్య మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రజల ఆరోగ్యానికి పూర్తి భద్రత కల్పించా రని అన్నారు. భీమవరం నియోజకవర్గంలో ప్రభు త్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వంద పడకల ఆసుపత్రిని వేగవంతంగా నిర్మిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజల ఆరోగ్యానికి ఆయన ఎంతో శ్రద్ధ తీసుకుని పనిచేస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలోకూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడ్డారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడె యుగంధర్, ముల్లి నరసింహమూర్తి, మాదిరెడ్డి శ్రీనివాస్, గంటా సుందర్‌కుమార్, పాలపర్తి జోనా, కందిగట్ల ఎడ్వర్డ్ పాల్గొన్నారు.

ఈ-క్రాప్ రైతుల జాబితా ప్రదర్శన



తాడేరు ఆర్బీకేలో రైతుల జాబితాను ప్రదర్శిస్తున్న ఏఓ నిమ్మల శ్రీనివాస్

భీమవరం అర్బన్: తాడేరు రైతు భరోసా కేంద్రంలో గురువారం ఈ-క్రాప్ నమోదైన రైతుల జాబితాను మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాధారిత గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలో ఈ-క్రాప్ నమోదు రైతుల జాబితా ప్రదర్శిస్తున్నామని, ఆ జాబితాలో ఈ-క్రాప్ నమోదు చేసుకుని రైతుల పేర్లు లేకపోయిన, అభ్యంతరాలు ఏమైనా ఉంటే వ్యవసాయ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకువస్తే సరిచేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 26 నుంచి 29 వరకు రైతు భరోసా కేంద్రాలలో ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతుల పేర్లను బోర్డులలో ప్రదర్శిస్తామన్నారు. రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేడు వేంద్రలో సురక్ష వైద్య శిబిరం

పాలకోడేరు: వేంద్రలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షుడు భూపతిరాజు చంటిరాజు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ప్రారంభిస్తారన్నారు. శిబిరంలో ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. కావున ప్రతి వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గ్రంధి శంకుస్థాపన

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం ఆర్టీసీ డిపో వద్ద రూ.25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పనిని ప్రణాళిక బద్ధంగా చేస్తున్నామన్నారు. పట్టణ అభివృద్ధికి కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే అభివృద్ధి పరంగా పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి శాయశక్తులా కృషిచేస్తున్నానని తెలిపారు.

డిపో రోడ్డు మలుపు వద్ద కట్టడాలను తొలగించండి

ఆర్టీసీ డిపో రోడ్డు మలుపు వద్ద ఉన్న కట్టడాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామలను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆర్టీసీ డిపో వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందని, ఈ మలుపులో ఉపయోగం లేని కట్టడాలు ఉన్నాయని, వాటిని తొలగిస్తే మలుపు వద్ద ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. వెంటనే ఈ పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, అల్లూరి నాగవల్లి, కానుబోయిన వెంకటరమణ, చెలంకి గిరి వేంద్ర విజయ దుర్గ, గాదిరాజు రామరాజు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, కోడె యుగంధర్, చెలంకి గిరి, ఏఎస్ రాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, నందమూరి ఆంజనేయులు, కందికట్ల ఎడ్వర్డ్, గంటా సుందర్‌కుమార్, కట్టా రవికుమార్, కాకిలేటి బాసు, భలే ఏసుబాబు, రామిశెట్టి జైసూర్య, కొత్తల కృష్ణబాబు, మెంటే బలరాం, పాలపర్తి జోనా, మున్సిపల్ ఎంఈ త్రినాథరావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



భీమవరంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

పంట కాలువల్లో నీటి నమూనాల సేకరణ

సాక్షి, భీమవరం: పంట కాలువలలో కాలుష్యంపై జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు గురువారం నాడు పంట కాలువలు పరిశీలన చేసి, నీటి నమూనాల సేకరించారని న్యాయవాది, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట గంగరాజు చెప్పారు. జిల్లాలోని అడవికోడు చానల్, ముత్యంకోడు చానల్‌లో శృంగవృక్షం, ఎగువ గ్రామాల వారు పెట్టిన మరుగుదొడ్ల, చేపల చెరువుల వ్యర్థాల పైపులు తొలగించాలని కోరుతూ జాతీయ హరిత ట్రిబ్యునల్‌ను ఆశ్రయించామన్నారు. జనవరిలో స్పందనలో కలెక్టర్ ప్రశాంతిని కలసి వినతిపత్రం ఇచ్చి, ఆరు గ్రామాల పరిధిలోని 30 వేల జనాభా, రైతులు సమస్యలను వివరించానని తెలిపారు. దీనిపై కలెక్టర్ ఆదేశాల మేరకు జలవనరుల శాఖ ఈఈ దక్షిణమూర్తి నేతృత్వంలోని అధికారుల బృందం శృంగవృక్షం, నందమూరు గరువు పంచాయతీలలోను, అడవికోడు కాలువను పరిశీలించి, అనంతరం నందమూరు గురువు గ్రామ సచివాలయంలో సర్వే శాఖాధికారులు, పలువురు గ్రామ సర్పంచ్‌లు, వివిధ రాజకీయ పార్టీ నేతలతో సమావేశమై సమస్య తీవ్రతను, ప్రత్యామ్నాయ చర్యలను చర్చించారన్నారు. శృంగవృక్షం, నందమూరు గరువులో డ్రెయినేజీ నిర్మాణం నిమిత్తం అంచనాలు తయారు చేయించి, నివేదికను కలెక్టర్ అందజేసినా, ఆ సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ (చెన్నై)లో కేసు వేసినట్లు గంగరాజు తెలిపారు.



నీటి నమూనాలు సేకరిస్తున్న అధికారులు

క్షీరారామలింగేశ్వరుని సేవలో ఆర్డీఓ

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామిని నరసాపురం ఆర్డీఓ డాక్టర్ అచ్యుత అంబరీష్ తన తల్లిదండ్రులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన అంబరీష్‌కు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గణపతి పూజ చేసి క్షీరారామలింగేశ్వరస్వామి, జనార్దన స్వామి, లక్ష్మీపార్వతి అమ్మవార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆయనను వేదపండితులు ఆశీర్వదించారు. అనంతరం ఆయనకు స్వామివారి చిత్రపటం అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు. ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు ఏఓగా సామ్యూల్ జాన్సన్

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు మండల వ్యవసాయాధికారిగా ఎం.సామ్యూల్ జాన్సన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నరసాపురంలో ఏఓగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ ఏఓగా పనిచేసిన రాజశేఖర్ నరసాపురానికి బదిలీ అయ్యారు. సామ్యూల్‌ను వ్యవసాయ విస్తరణాధికారులు, అసిస్టెంట్లు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నరసాపురం రూరల్: నరసాపురం మండలపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తామని ఎంపీడీఓ ఎన్వీ శివప్రసాద్‌యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మైలాబత్తుల సోని అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

వైభవంగా అమ్మవారి ఊరేగింపు

ఆకివీడు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా పలు చోట్ల వేదికల వద్ద నెలకొల్పిన అమ్మవార్ల విగ్రహాలను గురువారం నిమజ్జనం చేసేందుకు తరలించారు. స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్థానిక పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. వివిధ శక్తి వేషాలు, వేషధారణలు, సన్నాయి, డప్పు, తీన్‌మార్‌లతో యువత కేరింతల మధ్య ఊరేగింపు ప్రశాంతంగా జరిగింది. అనంతరం అమ్మవార్లను వెంకయ్య వయ్యేరు కాలువలో నిమజ్జనం చేశారు.

రూ.1.11 లక్షల ధర పలికిన అమ్మవారి లడ్డూ ప్రసాదం

ఆకివీడు: చినకాపవరం శివారు దండగర్రులో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి సమర్పించిన లడ్డూ పాట బుధవారం రాత్రి జరిగింది. 65 కేజీల లడ్డూ ప్రసాదాన్ని వేలంపాటలో రూ. 1,11,000 లకు గ్రామ ఆక్వా రైతు భూపతిరాజు రంగరాజు పాడి దక్కించుకున్నారు. కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయ 12వ వార్షికోత్సవం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత పదేళ్లుగా రంగరాజు అమ్మవారి లడ్డూ పాటలో పాల్గొంటున్నారు. 2021లో అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని అత్యధికంగా రూ.3.50 లక్షలకు పాడి సొంతం చేసుకున్నారు.



ఆకివీడులో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



ఊరేగింపులో వివిధ వేషధారణలు



లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్న రంగరాజు

చినకాపవరంలో డ్రెయిన్ పనులు ప్రారంభం

ఆకివీడు: గడపగడపకు మన ప్రభుత్వం నిధులు చినకాపవరంలో అభివృద్ధి పనులకు ఎంతగానో తోడ్పతోందని సర్పంచ్ నాతిరెడ్డి ఆదిలక్ష్మి అన్నారు. గ్రామంలోని బీసీ కాలనీ లో రూ.5 లక్షల వ్యయంతో సీసీ డ్రెయిన్ నిర్మాణానికి గురువారం ఆమె భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహారాజు తమ గ్రామంలోని అత్యవసర పనుల్ని గుర్తించి వాటి అభివృద్ధికి చేయూతనిచ్చారన్నారు. గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో ఆయా పనుల్ని వేగవంతంగా ప్రారంభించి, పూర్తి చేశామన్నారు. జెడ్పీటీసీ సభ్యులు వేగేశ్న వెంకట్రాజు (యండగండి శ్రీను), ఇతర నాయకుల సహకారంతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. పనుల్ని గ్రామ పార్టీ అధ్యక్షులు నాతిరెడ్డి అన్నవరం పర్యవేక్షిస్తున్నారు.



డ్రెయిన్ పనుల్ని నిర్వహిస్తున్న దృశ్యం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని హౌసింగ్‌బోర్డు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో రైల్వే ఫీడర్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.వెంకటేశ్వరరావు వెల్లడించారు. రైల్వేస్టేషన్ రోడ్డు, కోతిబొమ్మ సెంటర్, వెంకటరత్నం ఆసుపత్రి రోడ్డు, భూపాల్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

ముగిసిన దేవి నవరాత్రి ఉత్సవాలు

నరసాపురం రూరల్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్లకు నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా భారీ ఊరేగింపుతో విచిత్ర వేషధారణలు, ఆసాదుల నృత్యాలు, బాణసంచా, బ్యాండు మేళాల మధ్య ఊరేగింపుగా గ్రామోత్సవాలు నిర్వహించారు. మొగల్తూరులోని ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్లను, కేపీ పాలెం, శేరేపాలెం, రామన్నపాలెం, మోడి, పేరుపాలెం, ముత్యాలపల్లి తదితర గ్రామాల్లో అమ్మవార్లను ఘనంగా ఊరేగింపు ఉత్సవాలను నిర్వహించి అనంతరం గ్రామాల్లోని ప్రధాన కాలువల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యువతులు భక్తి గీతాలతో లయబద్ధంగా చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి.

26పీకేఎల్‌పిఈఎన్504 సిద్ధాంతంలో కనకదుర్గమ్మ గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండలో..

పెనుగొండ: సిద్ధాంతంలో బస్టాండ్ సెంటర్, ఘటాల దిబ్బల్లోని, ఆచంట వారి వీధి కృష్ణ దేవరాయ తెలగా కాపు సంఘం ఆధ్వర్యంలోనూ కనకదుర్గమ్మ అమ్మవారి గ్రామోత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి అమ్మవార్లకు కుంకుమార్చనలు అభిషేకంలు నిర్వహించారు. అనంతరం ఆయా సంఘాల ఆధ్వర్యంలో మేళతాళాలు, బుట్ట బొమ్మల విన్యాసాలు, బాణసంచా కాల్పులతో గ్రామోత్సవం నిర్వహించి, వశిష్టా గోదావరిలో నిమజ్జనం చేశారు.